తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
ఖమ్మం, మహబూబ్ నగర్
శనివారం 24-8-2024 పేజీలు : 8



## జూరాల ప్రాజెక్టుకు
# మళ్లీ పెరిగిన వరద

**అక్షర విజేత ధరూర్**

మూడు రోజుల నుంచి ఎగువ ప్రాంతాన కురుస్తున్న భారీ వర్షాలకు జూరాల ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరుతోంది. దీనికి తోడు కర్ణాటక జలాశయమైన నారాయణపూర్ డ్యాం 13గేట్ల ద్వారా 49,331 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న జూరాలకు విడుదల చేశారు.దీంతో జూరాల ప్రాజెక్టుకు వద్ద కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. ఎగువ నుంచి ప్రాజెక్టుకు 94,000 క్యూసెక్కుల వదర వచ్చిచేరుతున్నది. దీంతో అధికారులు ప్రాజెక్టు 20 గేట్లు ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్లే దిగువకు విడుదల చేస్తున్నారు. శుక్రవారం మధ్యాహ్నానికి జూరాల పూర్తిస్థాయి నీటిమట్టం 318.51 మీటర్లు. ప్రస్తుతం 318.40 మీటర్ల వద్ద నీరు నిల్వ ఉన్నది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం గరిష్టంగా 9.65 టీఎంసీలకు గాను ప్రస్తుతం 9.439 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. జూరాలకు 94వేల క్యూసెక్కులు ఇన్ ఫ్లో ఉండగా. ఔట్ ఫ్లో 1,21,244 క్యూసెక్కులు నమోదయింది.

## ప్రజాపంపిణీ బియ్యం
# అక్రమ రవాణా




**అక్షర విజేత ముదిగొండ**

వ్యాపారస్తులు అనుకుంటే పొరపాటే డీలర్లల్లే చీకటి వ్యాపారం చేస్తున్న వైనం.ప్రజలకు అందించాల్సిన డీలర్లలే పక్క దోవపట్టి అక్రమార్జన.గత 5రోజుల క్రితం ముదిగొండ మండలం సువర్ణపురం వద్దఅక్రమంగా బియ్యం తరలిస్తుండగా గ్రామస్తులు సమక్షంలో పట్టుబడినట్లు సమాచారం.అక్రమంగా తరలిస్తున్న బియ్యం 30క్వింటాలు ఉంటాయని.రేషన్ తరలించేందుకు వచ్చిన ఆటోవాహన డ్రైవరన్ని దొంగతనాలు జరుగుతున్నాయ్.ఈ సమయంలో ఇక్కడేందుకు ఉన్నారని మందలిం చినగ్రామస్థులు.మీకెందుకంటూ ఆటో వాహనంతో గ్రామస్తులను డ్రైవర్ బయపెట్టినట్లు సమాచారం.అక్రమమగా రేషన్ తరలిస్తున్న వాహనం వెనుక నే ఓ డీలర్ ఫైలెట్ గా ద్విచక్ర వాహనంపై పట్టుబడటం విశేషం.పట్టుబడినబియ్యం ,అక్రంగా తరలిస్తున్న డీలర్ పై చర్యలు ఏమయ్యాయని ఆగ్రామస్థుల సందేహం.అక్రమాలకు పాల్పడుతున్న డీలర్ల పై సంబంధిత సివిల్ సప్లై అధికారులు పట్టించుకోక పోవడంపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న ప్రజలు.



# శుభ్రత పాటిస్తే వ్యాధులు దూరం

**శ్రీరంగాపురంలో బ్లీచింగ్ చల్లుతున్న అధికారులు**

**- ఫ్రైడే డ్రై డే సందర్భంగా**

**గ్రామాల్లో పర్యటించిన అధికారులు**

ఆత్మకూరు, ఆగస్టు 23: పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటిస్తే సీజనల్ వ్యాధులు ధరిచేరవని ఆత్మకూరు మునిసి పల్ కమిషనర్ నాగ రాజు తెలిపారు. ఫ్రైడే డ్రై డే సందర్భంగా ఆయన శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని నాలుగో వార్డు ప్రజలకు శుభ్రతపై అవగాహన కల్పించారు. వర్షాలు అధికంగా ఉన్నందున వర్షపు నీరు నిలిచి దోమలు, ఈగలు వ్యాప్తి చెందే అవకాశం ఉంది. కావునా ఇంటి పరిసరాల చుట్టు శుభ్రత పాటించాలని సూచించారు. రోజు వారీగా వాడే నీటిని నిల్వ ఉంచుకోకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని తెలిపారు. తాగే నీటిని వేడి చేసి చల్లార్చుకుని తాగాలని తెలిపారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ గాయత్రి, వైస్ చైర్మన్ విజయ భాస్కర్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ మహేశ్వరి, పాల్గొన్నారు.

మిగతా 4లో...

## ప్రతి పీహెచ్‌సీ సిబ్బంది
# బాధ్యతతో పని చేయాలి
## డీఎమ్‌హెచ్‌వో

**అక్షర విజేత గద్వాల్ టౌన్**

జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శుక్రవారం మానోపాడ్, ఇటిక్యాల, క్యాతూర్, మల్దకల్, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది.. మెడికల్ ఆఫీసర్లు, హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, మరియు డీఈఓ లకు, అన్ని హెల్త్ ప్రోగ్రాం ల యందు డిఎంహెచ్వో డాక్టర్ సిద్దప్ప సమీక్ష సమావేశం నిర్వహించారు....



మిగతా 2లో...

# ఇందిరమ్మ ప్రభుత్వంని విమర్శించడం సిగ్గుచేటు



**అక్షర విజేత నేలకొండపల్లి**
కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు చూసి ఓర్వలేక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు పాలేరు కాంగ్రెస్ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు.ఇందిరమ్మ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ అమలు చేస్తుంటే అది చూసి తట్టుకోలేక బి ఆర్ ఎస్ నాయకులు ప్రభుత్వం పై తప్పుడు విమర్శలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు.గతంలో బి ఆర్ ఎస్,లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని చెప్పి చేయలేదని ఆయన విమర్శించారు.ఇందిరమ్మ ప్రభుత్వం చేస్తున్న రుణమాఫీ వల్ల రైతులు ఆనందం గా ఉన్నారని ఆయన అన్నారు.పదేళ్ల పాలించిన,బి ఆర్ ఎస్ ప్రభుత్వం వాళ్ళ ఆస్తులు సంపాదించుకున్నారు తప్ప సామాన్య ప్రజలకు చేసింది లేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికే ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నదని ఆయన తెలిపారు. పదేళ్ళు రాష్ట్రాన్ని దోచుకుని అధికారం లేకపోవడంతో ఏం మాట్లాడుతున్నారో తెలియకుండా బి ఆర్ ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇక ముందైన బి ఆర్ యస్ నాయకులు పద్ధతి మార్చుగుకోవాలని నాగరాజు హితవు పలికారు.రుణమాఫీ చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి కృతజ్ఞతలు నాగరాజు తెలియజేసారు.

# ప్రమాదంలో చిన్నోనిపల్లి రిజర్వాయర్ ముంపు గ్రామం

**అక్షర విజేత గట్టు**
ఇటీవల కురిసిన వర్షానికి భారీగా వచ్చిన వాగులు వంకలు వరద నీరు రావడంతో ఈ రిజర్వాయర్ లోకి పెద్ద ఎత్తున వాటర్ వచ్చి చేరడంతో ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారు ఎప్పుడు గ్రామంలోకి నీళ్లు వచ్చి మునిగిపోతుందా అని భయ ఆందోళనలో ప్రజలు ఉన్నారు పొంగిపొర్లుతున్నాయి రిజర్వాయర్ కాంగ్రెస్ పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సరిత తిరుపతయ్య గారు అధికారులతో మాట్లాడి అతి త్వరలో గ్రామం మునగకుండా చిన్నోనిపల్లి గ్రామస్తులను ఆదుకోని గ్రామస్తులను ఇబ్బంది పడకుండా చూడాలని అధికారులకు చెప్పడం జరిగింది రిజర్వాయర్ లోని వాటర్ నీరు బయటకి పంపించే విధంగా చర్యలు చేపట్టాలని కాంట్రాక్టర్ గారిని మరియు సంబంధిత



అధికారులను ఆదేశించారు ఆ తర్వాత పనులు ప్రారంభించి కాంట్రాక్టర్ గారు కాలువ తీయడానికి పనులు మొదలు పెట్టడం జరిగింది

# ప్రతి పీహెచ్‌సీ సిబ్బంది బాధ్యతతో పని చేయాలి డీఎమ్‌హెచ్‌వో



**అక్షర విజేత గద్వాల్ టౌన్**
జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శుక్రవారం మానోపాడ్, ఇటిక్యాల, క్యాతూర్, మల్దకల్, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది.. మెడికల్ ఆఫీసర్లు, హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, మరియు డీఈఓ లకు, అన్ని హెల్త్ ప్రోగ్రాం ల యందు డిఎంహెచ్వో డాక్టర్ సిద్దప్ప సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి హెల్త్ ప్రోగ్రాంలో బ్యాక్ లాగ్స్ ఉండకుండా చూడాలని, ఆన్లైన్, ఆఫ్లైన్ఎప్పటికప్పుడు, ఎంట్రీ చేయాలని, ప్రతి ఒక్కరు విధుల్లో నిర్లక్ష్యం చేయకుండా, విధుల యందు సమయపాలన పాటించాలని, ప్రస్తుతం జరుగుతున్న ఎన్సిడి ఏఎన్ఎం స్క్రీనింగ్ నెలనెలా టార్గెట్ పూర్తి చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు.. డాక్టర్ జి రాజు, డాక్టర్ ప్రసూన,,డాక్టర్ రిజ్వానా తస్నీర్, ఇన్చార్జి డిపిహెచ్ఎన్ఓ వరలక్ష్మి, డీడియం రామాంజనేయులు, ఎన్సీడీ జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్యాంసుందర్, ఏఎస్ఓ తిరుమలేష్ రెడ్డి, వివిధ ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**అక్షర విజేత ఎర్రుపాలెం:**
పార్టీలకతీతంగా అందరితో కలిసి మెలిసి ఉండే స్నేహశీలి, సౌమ్యుడు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను కాంగ్రెస్ అభిమానులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం బనిగండ్లపాడు శీలం సిద్ధారెడ్డి విగ్రహం వద్ద యన్నం పిచ్చిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి ప్రియతమ నాయకుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.తొలుత శీలం సిద్ధారెడ్డి విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించి, ఆయనకు97వ జన్మ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బండారు



నరసింహారావు,తల్లపురెడ్డి నాగిరెడ్డి,షేక్ ఇస్మాయిల్ ,యన్నం పిచ్చిరెడ్డి, దేవరకొండ శ్రీనివాసరావు, దేవరకొండ ఏడుకొండలు, అభిమాన నాయకులు తదితరులు పాల్గొన్నారు

## భౌతిక కాయానికి పూలమాల వేసి, నివాళులు అర్పించిన బాసు హనుమంతు నాయుడు



**అక్షర విజేత గద్వాల టౌన్:**
జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ నాయకుడు బాసు హనుమంతు నాయుడు, జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పెద్ద అగ్రహారనికి చెందిన ప్రదీప్ కుమార్ అనారోగ్యంతో మృతి చెందాడు,వెంటనే విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి వారి భౌతిక కాయనికి,పూలమాల వేసి, నివాళులు అర్పించి,తన,ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మోనేష్ సతీష్ తిరుమల్ సందీప్ భాస్కర్ గంగాధర్ కామేష్ పాల్గొన్నారు.

# సీడ్ పత్తి పొలంలో మొసలి

**అక్షర విజేత మల్దకల్**



మల్దకల్ మండల కేంద్రంలోని దేవర చెరువు వెనుక చాకలి కందన సవారి సీడ్ పత్తి పొలంలో మొసలి ప్రత్యక్షం కావడంతో కూలీలు భయాందోళనకు గురయ్యారు. ఉదయం సీడ్ పత్తి పనిచేయడానికి మొగ తోటలో పూలు తెంపడానికి వెళ్ళిన కూలీలకు మొసలి కనిపించడంతో గుండె ఆగినంత పని అయింది. వెంటనే పోలీసులకు ,అటవీశాఖ అధికారులకు తెలియజేయ దంతో హుటాహుటిన వారు వ్యవసాయ పొలానికి చేరుకుని జమ్మేదార్ పురేందర్, కానిస్టేబుల్ నిరంజన్, ఫారెస్ట్ సిబ్బంది సకాలంలో స్పందించి మొసలేని పట్టడానికి రైతుల సహాయం తీసుకున్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ జెడ్పి చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య

**అక్షర విజేత గద్వాల్ టౌన్**



బీచుపల్లి రామాలయం నందు జరిగిన గద్వాల పట్టణంలోని మద్రాస్ పెట్ వెంకటేశ్వరమ్మ పరుమాల భీముడు కుమారుడు నర్సింహులు యదవ్ రుపశ్రీ ల వివాహ వేదికలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య,పట్టణ మున్సిపల్ చైర్మన్ బివిఎస్.కేశవ్ హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాగేంద్ర యాదవ్,రంజీత్, కమ్మరి రాముడు,నాగులు యాదవ్,బోయ శ్రీనివాసులు,ధరూర్ రవి, రాజ నర్సింహ చిరుజయసింహ, క్రిష్ణ,జగదీష్, శ్రీనివాస్ రెడ్డి,మధు తదితరులు ఉన్నారు

## కాలువలను పరిశీలించిన ఎమ్మెల్యే

**అక్షర విజేత ధరూర్**



భారీ వర్షాల కారణంగా పాతపాలెం గ్రామం, నీలహళ్లి గ్రామాలలో రహదారి పోవడంతో రాకపోకల నిలిచిపోయాయ తెగిన కాలువలను వెంటన మరమ్మత్తు చేయాలని అధికారులను సూచించిన ఎమ్మెల్యే గద్వాల నియోజకవర్గం లో కె.టి దొడ్డి మండల పరిధిలోని పాతపాలెం గ్రామంలో ఇటీవలే కురిసిన భారీ వర్షం కారణంగా పాతపాలెం నీలహళ్లి గ్రామాలకు ప్రధాన రహదారి లో కాలువ తెగిపోవడంతో గ్రామస్తులకు రైతులకు రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నది ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తెగిపోయిన కాల్వలను పరిశీలించడం జరిగింది వెంటనే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండాలని అధికారులకు తాత్కాలికమైన రాకపోకలను ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, నాయకులు వెంకటన్న గౌడ్, ఆంజనేయులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

**అక్షర విజేత నేలకొండపల్లి**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు ఎటువంటి కొర్రీలు పెట్టకుండా రెండు లక్షల వరకు తక్షణమే రుణమాఫీ చేయాలి అని నేలకొండపల్లి మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రేషన్ కార్డు , ఆధార్ కార్డు, పేరు తప్పు ఉందని అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు రుణమాఫీ చేసి న్యాయం చేయాలని కోరారు.

## పలు శుభకార్యాలకు హాజరైన బాసు హనుమంతు నాయుడు



**అక్షర విజేత గద్వాల్ టౌన్:**

జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ నాయకుడు బాసు హనుమంతు నాయుడు,జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గం,గద్వాల పట్టణంలోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుకకు మరియు అయిజ పట్టణంలోని శ్రీ కృష్ణ ఫంక్షన్ హాల్ లో జరిగిన అడ్వకేట్ వేమారెడ్డి కుమారుడు సాయి తేజ రెడ్డి వెడ్స్ మన్విశ్రీ ల వివాహ వేడుకకు హాజరై,నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపారు,అదేవిధంగా గద్వాల్ పట్టణంలోని హమాలి కాలనీ లో నూతన గృహప్రవేశానికి హాజరయ్యారు,ఈ కార్యక్రమంలో మాజీ గ్రంధాలయ చైర్మన్ పటేల్ విష్ణు వర్ధన్ రెడ్డి,కౌన్సిలర్ కోటేష్ అడ్వకేట్ వెంకటేష్ తిరుమలేష్ తుమ్మలపల్లి మద్దిలేటి గోపి గంగాధర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## ఏవో శంకర్‌లాల్‌కు ఆత్మీయ వీడ్కోలు

**అక్షర విజేత అయిజ**



జోగులాంబ గద్వాల అయిజ మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయ అధికారి ఏవోగా పని చేసి శంకర్ లాల్ చేవెళ్ల కు బదిలీ అయినా సందర్భంగా అయిజ ఫర్టిలైజర్ షాప్ అసోసియేషన్ అధ్యక్షుడు యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో పూల బొకే ఇచ్చి శాలువాతో సన్మానం సన్మానం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో వి బ్రహ్మయ్య ఆచారి డిఏవో గోవింద నాయక్ నూతన ఏవో జనార్ధన్ పాల్గొన్నారు

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అల్లంపూర్ చెల్లా వెంకట్రాంరెడ్డిని ఎమ్మెల్యే విజయుడుకి ఆహ్వానం

**అక్షర విజేత అయిజ:**



అయిజ మండలంకు సంబంధించిన త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు పల్లకి ఊరు విరిగింపు కార్యక్రమమునకు అల్లంపూర్ చల్లా వెంకట్రాంరెడ్డి కి అలాగే ఎమ్మెల్యే విజయుడు కి పాంప్లెంట్ తో స్వాగతించారు ఈ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు మీ ద్వారా ప్రారంభించాలి అని ఆయనను ఆహ్వానించడం జరిగింది ఐజ శాఖ సభ్యులు కమిటీ ప్రెసిడెంట్ వి నరేష్ భాస్కర్ ఆంజనేయులు వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాం వెన్నులో వణుకు పుట్టించిన ధీరుడు షాహిద్ షోయబుల్లాఖాన్

## ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యండి జబ్బర్

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి**



నేను దేశం కోసం మరణిస్తున్నందుకు నాతో పాటు మీరు సంతోషించాలి" అని చెప్పిన వీరుడు సోయాబుల్లాఖాన్. వనపర్తి జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ నగర్ లో పార్టీ కార్యాలయంలో సోయాబుల్లాఖాన్ 76 వ వర్ధంతి నిర్వహించి ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యండి జబ్బర్ సోయాబుల్లాఖాన్ గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడుతూలి మరణశయ్య మీదినుండి తల్లి,దండ్రులకు, భార్యకు హితబోధ చేయడం అనేది వీరులకే సాధ్యం. హైదరాబాద్ సంస్థానంలోని దొరల,దేశ్ ముఖ్ ల, రజాకార్ల ఆగాడాలను,నిజాం నిరంకుశ పాలనను సవాల్ చేస్తూ నిప్పుకణికల్లాంటి అక్షరాలతో నిజాం వెన్నులో వణకుపుట్టించిన ధీరుడు షహీద్ షోయబుల్లా ఖాన్. హైదరాబాద్ విముక్తి కోసం ప్రాణాలనే పణంగా పెట్టిన తెలంగాణ నిప్పురవ్వ షోయబుల్లాఖాన్ ను నిజాం ప్రభుత్వం దారుణంగా హతమార్చింది.నేడు షోయబుల్లాఖాన్ 76వ వర్ధంతి.ఈ సంధర్భంగా 1920 అక్టోబర్ 17న ఖమ్మం జిల్లా సుబ్లేడ్ లో జన్మించాడు.తండ్రి .షోయబ్ బొంబాయిలో ఇంటర్మీడియట్ వరకు చదివి హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి జర్నలిజంలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేశాడు.తెలంగాణ అగ్నిగోళంలా మండుతున్న కాలమది. భూస్వాముల,దొరల,దేశ్ ముఖ్ ల రాక్షసత్వాన్ని ఎదురిస్తూ హైదరాబాద్ సంస్థానంలో రగల్ జెండాలు ఎత్తుకొని దోపిడి సాగదంటూ సామాన్యుడు సాయుధుడై సమరం సాగిస్తున్న రోజులవి.సరిగ్గా అప్పుడే గుండెల నిండా ప్రజాస్వామ్య కాంక్షతో, దుర్మార్గ పాలనను ఎదురించే చైతన్యంతో ఉస్మానియా క్యాంపస్ నుంచి షోయబుల్లా ఖాన్ డిగ్రీ పట్టా చేతపట్టుకొని బయటకొచ్చాడు.షోయాబుల్లాఖాన్‌కు అజ్ఞాత వ్యక్తుల నుండి బెదిరింపు లేఖలు రాసాగాయి.ఆ బెదిరింపులను ఆయన ఏ మాత్రం ఖాతరు చేయలేదు.చివరకు రయ్యత్ పత్రిక కూడా పాలకవర్గాల ఆగ్రహానికి గురై మూతపడింది. ఆయన అధైర్యపడలేదు.ప్రజల పక్షంగా నిరంకుశ పాలకుల విరీద పోరాటం సాగించాల్సిందేనని షోయాబుల్లాఖాన్ నిశ్చయించుకున్నాడు.స్వయంగా జాతీయ పత్రికను ఆరంభించడానికి పూనుకున్నాడు. తల్లి,భార్యలపై ఉన్న నగలు అమ్మి రామకృష్ణారావు ఇళ్ళు అద్దెకు తీసుకుని ఇమ్రోజ్ అనే ఉర్దూ దినపత్రికను ప్రారంభించాడు.ఇమ్రోజ్ ప్రథమ సంచిక 1947 నవంబరు 15న విలువడింది.ఆర్థిక ఇబ్బందులు చుట్టుముడ్తున్నా,ఇమ్రోజ్‌ను ప్రజల పత్రికగా తీర్చిదిద్దాడు.నిజాం నిరంకుశత్వం, ఉన్మాదుల మతదురహంకారం మీద తిరుగులేని సమరం కొనసాగించాడు. బుల్లెట్టఅయినా షోయబుల్లాఖాన్ తగ్గలేదు.సత్యాన్వేషణలో ప్రాణాలు పోవడం గర్వించదగ్గ విషయమన్నాడు. ఆగస్టు 22 అర్ధరాత్రి వరకు కాచిగూడ చౌరస్తాలోని ఇమ్రోజ్ పత్రిక ఆఫీసులో పని పూర్తి చేసుకుని నడుస్తూ లింగంపల్లిలోని తన ఇంటికి బయలు దేరారు షోయబుల్లాఖాన్,ఆయన బావమరిది ఇస్మాయిల్ ఖాన్.చప్పల్ బజార్ కు చేరగానే అకస్మాత్తుగా పదిమంది నిజాం ప్రభుత్వ గూండాలు షోయబుల్లాఖాన్ పై విరుచుకుపడ్డారు.తన రాతలతో నిజాంకు,దొరలకు చెమటలు పట్టించిన ఆ ధీరుని చేతులను నరికేశారు.భయమంటే తెలియని ఆ గుండెలపైకి బుల్లెట్ల వర్షం కురిపించారు. అడ్డుకో బోయిన ఇస్మాయిల్ చేతులు నరికారు. తుపాకీ చప్పుళ్లు విని స్థానికులు బయటకురావడంతో దుండగులు పారిపోయారు.నెత్తుటి మడుగులో ఉన్న షోయబుల్లాఖాన్ ను ఉస్మానియా హాస్పిటల్ కు తరలించారు.రెండు గంటల తరువాత స్పృహలోకి వచ్చిన షోయబుల్లాఖాన్ "మరణం అనివార్యం, చావునుండి ఎవరు తప్పించుకోలేరు.ఆ మరణం ఒక మంచి లక్ష్యం కోసమైతే గర్వించాలి.నేను దేశం కోసం మరణిస్తున్నందుకు నాతో పాటు మీరు సంతోషించాలి" అని తల్లి, దండ్రులకు, భార్యకు చెప్పాడు.మిత్రులతో ఇమ్రోజ్ పత్రికను కొనసాగించాలని కోరాడు.ఇరవై ఎనిమిది సంవత్సరాల యుక్త వయస్సులోనే ఎంతో మనోధైర్యం, పరిణితి ప్రదర్శించాడు. దేశంలో భాగ కావాలని కోరు ఉదాత్తమైన భావాలు కలిగి ఉండ సాధారణమైన. అలాంటి త్యాగమూర్తుల సందేశం నేడు దేశానికి ఎంతో అవసరం.మత విశ్వాసాలకు అతీతంగా యువతీ,యువకులందరికి ఆయన ఆదర్శనీయుడు. దేశంలో ప్రస్తుతం మతోన్మాద శక్తులు పెట్రేగి లౌకిక ప్రజాస్వామిక విలువలను సవాల్ చేస్తున్నాయి. తెలంగాణలో షోయబుల్లాఖాన్ వర్ధంతి సందర్భాన్ని కూడా మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు మతోన్మాదులు వాడుకుంటున్నారు. కార్యక్రమంలో ఆవాస్ జిల్లా కార్యదర్శి కాజా, రైతు సంఘం కార్యదర్శి బాల్ రెడ్డి ,ఐద్వా ఉపాధ్యక్షురాలు ఉమా,ఆశన్న,వెంకటస్వామి, రవి,నవీను కాజా వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పుట్టిన ఊళ్లో మహిళా జర్నలిస్ట్ లను కొట్టి,అసభ్యంగా ప్రవర్తిస్తారా

**అక్షర విజేత గట్టు:**



ఇదేనా ఇందిరమ్మ రాజ్యంలో జర్నలిస్ట్ లకు,రక్షణ వందశాతం రుణమాఫీ నిజమైతే అంత భయమెందుకు,మహిళ జర్నలిస్ట్ లపై దాడి చేసిన వాళ్లపై కేసులు పెట్టి అరెస్ట్ చేయాలని డిమాండ్ మహిళా జర్నలిస్ట్ లపై దాడి ఘటనను తీవ్రంగా ఖండించిన మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు,రైతు రుణమాఫీ అసలు వాస్తవాలను ప్రజలకు చూపించేందుకు సీఎం సొంత ఊరు కొండారెడ్డిపల్లికి వెళ్లిన మహిళా జర్నలిస్టులు సరితా విజయారెడ్డిపై సీఎం అనుచరులు దాడి చేయటాన్ని బాసు శ్యామల,హనుమంతు నాయుడు తీవ్రంగా ఖండించారు,ఈ సందర్భంగా ఆమె ఓ ప్రకటనను విడుదల చేశారు.ఈ సందర్భంగా బాసు శ్యామల మాట్లాడుతూవిధి నిర్వహణలో ఉన్న జర్నలిస్ట్ లపై దాడి చేయటం హేయమైన చర్య అని మండిపడ్డారు.ఇందిరమ్మ పాలనగా ఫోజులు కొట్టే రేవంత్ రెడ్డి,మీ పాలనలో మహిళా జర్నలిస్టులకే రక్షణ లేకపోతే ఎలా అని ప్రశ్నించారు.ఇద్దరు మహిళ జర్నలిస్ట్ లు ఏం తప్పు చేశారు,కొండారెడ్డి పల్లెలలో రైతులకు రుణమాఫీ జరిగిందా అని తెలుసుకోవటానికి వెళితే,కాంగ్రెస్ గుండాలు దాడి చేయటమేమిటనీ ప్రశ్నించారు.ఆడపిల్లలని కూడా చూడకుండా బురదలో నూకేసి,కొట్టి,అసభ్యంగా ప్రవర్తించి వాళ్లకు అవమానం చేయటం ఎంత హేయమని అని అన్నారు. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే.రుణమాఫీ వంద శాతం చేసింది నిజమైతే ఎందుకు భయం ఎందుకు నువ్వు పుట్టిన ఇంటి ముందట ఇద్దరు ఆడబిడ్డలకు అవమానం చేశావని ప్రశ్నించారు.మహిళా జర్నలిస్టులపై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపైన వెంటనే కేసులు నమోదు చేసి వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.మహిళా కమిషన్ కూడా ఈ దాడిపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు...

# సామాజిక ఆరోగ్య కేంద్ర పరిసర ప్రాంతం రాత్రివేళలో చిమ్మ..చీకటి

**అధికారుల దృష్టికి పోయిన పట్టించుకోవడం లేదు**

**అక్షర విజేత వీపనగండ్ల:**



వీపనగండ్ల మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్ర పరిసర ప్రాంతాలలో స్తంభాలకు లైట్లు లేక రోగులు అనేకమైన ఇబ్బందులు పడుతూ రాత్రి వేళలో ఏదైనా సంఘటన జరిగితే ఆరోగ్య కేంద్రానికి వెళ్లాలంటే సెల్ ఫోన్ లైట్లు వేసుకొని వెళ్లే పరిస్థితి నెలకొన్నది. ఇట్టి విషయాన్ని ఎంపీడీవో జి.శ్రీనివాస్ రావుకు తెలియపరిస్తే రెండు రోజుల్లో స్తంభాలకు లైట్లు వేయిస్తానని గత పది రోజుల్లో పైగా మాటలు చెబుతూ కాలం గడుపుతూ వస్తున్నాడు. మండల కేంద్రంలో 30 పడకల ఆరోగ్య కేంద్రం పేరుకే ఉంది,తప్ప దాని పట్టించుకునే నాధుడే కరువైపోయారు. రాత్రి వేళలో చిమ్మ..చీకటితో పరిసర ప్రాంతం ఉండడంతో ఆరోగ్య కేంద్ర సిబ్బంది భయభ్రాంతులతో కొలువులు చేసే పరిస్థితి నెలకొన్నది.కాబట్టి తక్షణమే జిల్లా ఉన్నతాధికారుల స్పందించి ఆరోగ్య కేంద్ర పరిసర ప్రాంతాలలో లైట్లు వేసే విధంగా చూడాలని గ్రామ ప్రజలు,వివిధ గ్రామాల నుండి వచ్చే ప్రజలు కోరుతున్నారు.

## దళితుల ఐక్యత అనే నినాదం చెప్పుకోవడానికే

# ఆచరించడంలో హాస్యాస్పదం

**బిర్రు మహేందర్ మాదిగ ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు**

**ఓ సంపన్న మాలలారా ఎందుకింత ఉలిక్కిపాటు?**

**అక్షర విజేత ఖమ్మం :–**



మీరు పలికినా మీ నినాదాల్లో నీతి లేదని రుజువయింది, ఎందుకంటే, ఆ నినాదం, భారత రాజ్యాంగం వర్ధిల్లాలి, బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధిల్లాలి, దళితుల ఐక్యత వర్ధిల్లాలిబాబా సాహెబ్ అంబేద్కర్, భారత రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్ ఫలాలను, సామాజిక న్యాయం చొప్పున ఎవరి జనాభా నిష్పత్తి ప్రకారం వారి వాటా సమానంగా పలుచుకోవాలని, బాబా సాహెబ్ చెప్పిన మాట మర్చిపోతిరా సోదరాబాబా సాహెబ్ అంబేద్కర్ అంటేనే భారత రాజ్యాంగం, భారత రాజ్యాంగం అంటేనే బాబాసాహెబ్ అంబేద్కర్,భారత రాజ్యాంగం అన్నా లేదా బాబాసాహెబ్ అంబేద్కర్ అన్న సామాజిక న్యాయానికి మూలం,అనే వాస్తవము గ్రహించు ఓ అన్నలారాదళితుల ఐక్యత అనే నినాదం చెప్పుకోవడానికి అందంగానే ఉంటుంది, కానీ ఆచరించడంలో హాస్యాస్పదంగా ఉందని, భారత్ బందుకు పిలుపునిచ్చిన దాన్నిబట్టి చూస్తే అర్థమవుతుంది ఓ మాలన్న,మాల, మాదిగలు ఇద్దరు అన్నదమ్ములే అన్న మాట మర్చిపోయి, మన తాత బాబా సాహెబ్ అంబేద్కర్ మనకు ఇచ్చిన రిజర్వేషన్ ఫలాలను, అన్నదమ్ముల వలె పంచుకోవాలని, చెప్పేది బోయి, ఒక్కరే తినాలని, మొండితనముతో, భారత్ బంద్ కు పిలుపునివ్వడమే నీతి మాలిన మాటలని, వారు అంబేద్కరిస్టులు కారని, ఈ దేశానికి మరోసారి బట్టబయలు చేసిన సందర్భమే భారత్ బంద్ మాలల్లో ఉండబడిన మేధావులు, రాజకీయనా యకులు,ఎస్సీవర్గీకరణనువ్యతిరేకించిన ఎవరైనా సరే, మనువాద పోకడలకు స్వస్తి చెప్పి, మానవత వాదులుగా, ఇకనైనా కళ్ళు తెరిచి, ఎస్సీ వర్గీకరణ న్యాయమే అనిఎవరి జనాభా నిష్పత్తి ప్రకారం వారి వాటా పంచుకోవాలని, అదే సామాజిక న్యాయమని, అదే బాబా సాహెబ్ అంబేద్కర్ నినాదం అని, అదే భారత రాజ్యాంగం అని, అదే దళితుల ఐక్యతని, గ్రహించి ముందుకెళ్ళు తోబుట్టులారా ఈ దేశానికి అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిద్దాందళితుల ఐక్యతకు భారతదేశమే నిదర్శనమని, ఇతర దేశాలకు ఆదర్శంగానిలబడదాం,రాజ్యాధికారాన్ని సాధించుకుందాం–

# శుభ్రత పాటిస్తే వ్యాధులు దూరం

**శ్రీరంగాపురంలో బ్లీచింగ్ చల్లుతున్న అధికారులు**

**- ఫ్రైడే డ్రై డే సందర్భంగా గ్రామాల్లో పర్యటించిన అధికారులు**

**ఆత్మకూరు, ఆగస్టు 23:** పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటిస్తే సీజనల్ వ్యాధులు దరిచేరవని ఆత్మకూరు మునిసిపల్ కమిషనర్ నాగ రాజు తెలిపారు. ఫ్రైడే డ్రై డే సందర్భంగా ఆయన శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని నాలుగో వార్డు ప్రజలకు శుభ్రతపై అవగాహన కల్పించారు. వర్షాలు అధికంగా ఉన్నందున వర్షపు నీరు నిలిచి దోమలు, ఈగలు వ్యాప్తి చెందే అవకాశం ఉంది. కావునా ఇంటి పరిసరాల చుట్టు శుభ్రత పాటించాలని సూచించారు. రోజు వారీగా వాడే నీటిని నిల్వ ఉంచుకోకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని తెలిపారు. తాగే నీటిని వేడి చేసి చల్లార్చుకుని తాగాలని తెలిపారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ గాయత్రి, వైస్ చైర్మన్ విజయ భాస్కర్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ మహేశ్వరి, పాల్గొన్నారు.

**ఆత్మకూరులో..**

అమరచింత : విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల శుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని మునిసిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ అన్నా రు. శుక్రవారం ఫ్రైడే డ్రైడేలో భాగంగా మండలం లోని పామిరెడ్డిపల్లి శివారులోని కేజీబీవీలో పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంత రం పాఠశాలలో దోమల నివారణ మందులు పిచికా రి చేశారు. పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించి విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం జరిగిన అవగాహన సదస్సులో చైర్ పర్సన్ మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్, డాక్టర్ నిస్సార్, మునిసిపల్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

**వీపనగండ్లలో**

వీపనగండ్ల : పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని దోమల వ్యాప్తిని నివారించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం మండలంలో డ్రై డే సందర్భంగా వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు గ్రామంలో పర్యటించా రు. మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు సూచించారు. మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమలు గుడ్లు పెట్టి వాటి సంతతిని పెంచుకుంటాయని, దోమల వల్ల విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని రోగాల బారిన పడకుండా జాగ్రత్త పడాలని తెలిపారు.

**శ్రీరంగాపురంలో..**

శ్రీరంగాపురం : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని స్పెషల్ ఆఫీసర్‌ను తహసీల్దార్ మురళి సూచించారు. శుక్రవారం మండలంలోని నాగరాల, తాటిపాముల గ్రామాల్లో ఆయన పర్యటించి మురుగు శుభ్రం చేయించాలని, రహదారులపై నిలువ నీటిని తొలగించాలని అధికారులను ఆదేశించారు.

# 25న జన విజ్ఞానవేదిక(జెవివి )జిల్లా మహా సభ

**అక్షర విజేత ఖమ్మం టౌన్:**



ఈ నెల 25న ఆదివారం ఖమ్మం నగరంలోని లోని కవితా మెమోరియల్ డిగ్రీ కాలేజీలో జెవివి జిల్లా మహాసభను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అలవాల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్ష , కార్య దర్శులు తుమ్మల శివన్నారాయణ, కె.రామారావు పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మం లోని జెవివి జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత మహా సభ నుండి నేటి వరకు కార్యక్రమాలను సమీక్షించుకుని భవిష్యత్తు కార్యాచరణను నిర్దేశించుకొనున్నట్లు తెలిపారు. ఈ మహాసభకు జెవివి రాష్ట్ర అధ్యక్షులు కోయ వెంకటేశ్వరరావు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ మహా సభను జయప్రదం చేయాలని కోరారు.

## బిజెపి నాయకులతో కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు భేటీ

**అక్షర విజేత తల్లాడ:**



ఖమ్మం జిల్లా తల్లాడ బిజెపి నాయకులతో కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలోని భాగంగా ఈనెల 26నా ఖమ్మంలో జరిగే బిజెపి మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శుల సమావేశానికి మండల అధ్యక్షుడు కార్యదర్శులు హాజరై సమావేశంలో పాల్గొని పార్టీ యొక్క విధివిధానాలు తెలుసుకోవాలని సూచించారు. అలాగే మండల పార్టీ ఆధ్వర్యంలో రైతుల కోసం పోరాడాలని, ప్రభుత్వం రైతు రుణమాఫీ పేరిట రైతులను దగా చేస్తుందని రుణమాఫీ కానీ రైతులకు బిజెపి పార్టీ అండగా నిలిచి వారి తరపున రుణమాఫీ కోసం పోరాటం చేయాలని మండల నాయకులను సూచించారు. బిజెపి పార్టీ అంటే రైతులకు తరపున రైతుల కోసం పోరాటం చేస్తుంది అని రైతులకు నమ్మకం కలిగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆపరేటివ్ సెల్ కన్వీనర్ బాలాజీ నాయక్, మండల కార్యదర్శి రాయల రమేష్, మాజీ సర్పంచ్ పాల్గొన్నారు

## పండగలు ఐక్యతను చాటి చెబుతాయి

**ఎమ్మెల్యే మేఘా రెడ్డి**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**

వనపర్తి గ్రామీణ ప్రాంతాలలో జరుపుకునే పండుగలు ప్రజల మధ్యన ఉండే ఐక్యతను చాటిచెబుతాయని వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు పేర్కొన్నారు శుక్రవారం వనపర్తి పట్టణంలోని పాత బజార్, గాంధీనగర్, ఇందిరకాలనీ, నందిమల్ల గడ్డ కాలనీలలో నిర్వహించిన బోనాల పండుగలో ఎంఎల్ఏ పాల్గొని పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే భక్తులతో పాటు డబ్బు వాయిద్యాలను మోగిస్తూ భక్తులతో మమేకమైపోయారుఈ సందర్భంగా మాట్లాడుతూ శుభాకాంక్షలు తెలియజేశారు ఆలయాలకు సంబంధించిన సమస్యలను గుర్తించి పరిష్కరించుకుందామని వారికి హామీ ఇచ్చారు.టిబి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్ల చెందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, కౌన్సిలర్లు వెంకటేష్, శరవంద, మార్కెట్ డైరెక్టర్ సురేష్, లక్కాకుల సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్సీ ఎమ్మెల్యే



**అక్షర విజేత అయిజ:**
జోగులాంబ గద్వాల్ జిల్లా,అలంపూర్ నియోజకవర్గం,అయిజ పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బావబామ్మర్దులు,వేమారెడ్డి,మల్లికార్జున్ రెడ్డి పిలుపు,మేరకు నేడు అయిజ,పట్టణలో గద్వాల్ రోడ్డు శ్రీ కృష్ణ ఫంక్షన్ హాల్ నందు,మన్వి శ్రీ వెడ్స్ సాయితేజ రెడ్డి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులకు తలంబ్రాలు వేసి ఆశీర్వదించిన,ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి అలంపూర్,శాసనసభ్యులు, విజయుడు అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు ఇట్టి వివాహ వేడుకలో అయిజ మున్సిపాలిటీ చైర్మన్,వైస్ చైర్మన్, కౌన్సిలర్లు,మాజీ గ్రంథాల చైర్మన్లు,సింగిల్ విండో అధ్యక్షులు,సింగిల్ విండో డైరెక్టర్లు,మాజీ ఎంపిటిసి, మాజీ జడ్పిటిసిలు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు,ఉప సర్పంచ్లు,వార్డ్ మెంబర్స్,కోఆప్షన్ మెంబర్స్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మొసలి కథ సుఖాంతం

**దేవరచెరువు వద్ద భయాందోళనకు తెర**



**అక్షర విజేత మల్లకల్**
మల్దకల్ మండల కేంద్రంలోని దేవరచెరువు వెనుక పొలంలో ఉదయం కనిపించిన మొసలి భయాందోళనలకు కారణమైంది. పొలంలో పనిచేస్తున్న కూలీలు మొసలిని చూసి భయంతో వెంటనే పోలీసులు, అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు.ఘటనాస్థలికి చేరుకున్న అధికారులు మొసలిని పట్టుకునే ప్రయత్నం చేసేలోపే, అది పరిసరాల్లోని ఒక బావిలోకి పడిపోయింది. అనంతరం రైతుల సహకారంతో అటవీ సిబ్బంది బావి నుంచి మొసలిని బయటకు తీసి, నదిలోకి వదిలినట్లు సమాచారం.

## కొల్లాపూర్ విష్ణువర్ధన్ రెడ్డికి సన్మానం

**అక్షర విజేత గద్వాల్ టౌన్**



జోగులాంబ గద్వాల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ.బండ్ల చంద్రశేఖర్ రెడ్డి శ్రీరమ్య ఇండస్ట్రీస్ అధినేత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డి సి సి బి ప్రెసిడెంట్ గా కొల్లాపూర్ విష్ణువర్ధన్ రెడ్డి గారు ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ధరూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ర్యాలంపాడు నరేందర్ రెడ్డి. మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# సీతారాములుకు పట్టాభిషేకమెప్పుడు

**అక్షర విజేత ఖమ్మం సిటీ :**
ఆయన కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ శ్రేణులకు పరిచయం అక్కరలేని కాంగ్రెస్ వాది. ఎంతోమంది పార్టీలో పదవులు అనుభవించి చివరకు పార్టీని వీడి వెళ్లినప్పటికీ, ఆయన మాత్రం ఎన్నడు పార్టీని వీడింది లేదు. పుట్టినప్పటి నుండి కడవరకు కాంగ్రెస్ వాదిగానే ఉండాలనేది ఆయన లక్ష్యం. పదవుల కోసం ఏనాడు పాకులాడకుండా పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేసిన ఘనత ఆయన సొంతం.



**ఐదు దశాబ్దాలుగా కాంగ్రెస్లోనే**
ఖమ్మం నగరానికి చెందిన కొత్తా సీతారాములు ఐదు దశాబ్దాలకు కాంగ్రెస్తోనే తన రాజకీయ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాడు. 1978 సంవత్సరం నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పనిచేస్తూ పార్టీ కోసం తన వంతు కృషి చేస్తున్నాడు. నాటినుండి యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా పనిచేశాడు. 1981లో కాంగ్రెస్ పార్టీ నుండి ఖమ్మం నగరంలో మున్సిపల్ కౌన్సిలర్ గా ఎన్నికయ్యాడు. 1989లో కన్స్యూమర్ ఫోరం స్టేట్ డైరెక్టర్గా పని చేశాడు. 12 సంవత్సరాల పాటు జిల్లా కాంగ్రెస్ కార్యాలయ ఇన్చార్జిగా, ఐఎన్టీఏ రాష్ట్ర కార్యదర్శిగా, జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీకి తన సేవలను అందించాడు.

**ఎమ్మెల్యే అవకాశాన్ని వదులుకొని**
1985 వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఖమ్మంలో ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు పార్టీ అవకాశం కల్పించింది. తాను ఆర్థికంగా స్థితివంతుడు కాకపోవడంతో ఆ అవకాశాన్ని వదిలేసుకున్నాడు. నాడు తనకు పదవి రావడం కన్నా పార్టీ ఖమ్మంలో బలంగా ఉండాలని నిర్ణయించుకొని క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేశాడు. ఇటు పార్టీలోనూ, అటు మున్నూరు కాపు సంఘంలోనూ కాంగ్రెస్ కోస

**కొత్తవారికే ప్రాధాన్యత ఇస్తే ఎలా!**
ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మున్నూరు కాపు సంఘం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావుకు మద్దతు ప్రకటించి ఆయన గెలుపు కోసం కృషి చేయడంలో కొత్తా సీతారాములు పాత్ర మరువలేనిది. తనతో పాటు ఖమ్మం కాంగ్రెస్ లో పనిచేసిన ఎంతో మంది నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని వీడిన ఆయన మాత్రం ఏనాడుస్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని వీడిన ఆయన మాత్రం ఏనాడు పార్టీని విడాలని ఆలోచన కూడా చేయలేదుస్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని వీడిన ఆయన మాత్రం ఈనాడు పార్టీని విడాలని ఆలోచన కూడా చేయలేదు. ఇలాంటి నికార్సైన కాంగ్రెస్ కార్యకర్తకు ఇప్పటికైనా నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించాలని కార్యకర్తలు.

# జిల్లా వ్యాప్తంగా బ్లాక్ డే విజయవంతం

**ప్రజా పాలనలో పాత పెన్షన్ ను పునరుద్ధరించాలి**

**బ్లాక్ డే సందర్బంగా నల్ల రిబ్బన్లతో భారీ స్థాయిలో నిరసన, జీవో ప్రతులు దగ్ధం**

**అక్షర విజేత గద్వాల్ టౌన్**
తెలంగాణ స్టేట్ సీపీయస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు గత టీఆర్ఎస్ ప్రభుత్వం సిపిఎస్ విధానంలోనే కొనసాగుతామని 23 ఆగస్టు 2014 ఇచ్చిన జీవో నెంబర్ 28కు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా అన్ని శాఖలా ప్రభుత్వ కార్యాలయాలల్లోను, ప్రతి పాఠశాలల్లోను ,మండల కేంద్రాల్లోను ప్రతి సిపిఎస్ ఒపిఎస్ ఉద్యోగి నల్ల రిబ్బన్ ధరించి విధులకు హాజరు అయ్యి భారీ స్థాయిలో నిరసన తెలియజేశారు.జిల్లా కేంద్రం కలెక్టరేట్ ప్రాంగణంలో భోజన విరామ సమయంలో జీవో నెంబర్ 28 కు వ్యతిరేకంగా సిపిఎస్ వద్దు – ఓపిఎస్ ముద్దు,ఒక్కటే సర్వీస్ ఒక్కటే పెన్షన్ వంటి నినాదాలతో అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులతో నిరసన తెలియజేశారు. అనంతరం ఏవో వీరభద్రప్ప కి వినతిపత్రం అందజేశారు.వక్తలు మాట్లాడుతూ – కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు గుదిబండగా మారిన సీపీయస్ ను రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు . సిపిఎస్ విధానం రద్దు చేయడం ద్వారా ప్రతినెల 80 కోట్ల రూపాయలు ప్రభుత్వానికి మిగులుతాయని ఆ డబ్బును ప్రజా సంక్షేమానికి వాడుకోవచ్చు అని తెలియజేశారు.సాయంత్రం 6 గంటలకు కృష్ణవేణి చౌరస్తాలో జీవో 28 ప్రతులను దగ్ధం చేయడం జరిగింది.




ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ వీరభద్రప్ప , టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాగార్జున గౌడ్ , టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ కార్యదర్శి భీమన్న,సిపిఎస్ యూనియన్ రాష్ట్ర సహాధ్యక్షులు విష్ణు, సిపిఎస్ జిల్లా అధ్యక్షులు నాగరాజు, జిల్లా ట్రెజరర్ వన్నవాడ రమేష్ కుమార్, జిల్లా గౌరవాధ్యక్షులు బుచన్న, జిల్లా కార్యదర్శి పరుష రామ్,అర్పిత, బద్రునిస బేగం, రేణుక , జిల్లా మహిళా కార్యదర్శి వెంకటలక్ష్మి, రఫీ ,సుధాకర్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ పండు చెక్కుల పంపిణీ కార్యక్రమంని విజయవంతం చేయండి

**య ర్రం బాల గంగాధర తిలక్ ఖమ్మం నియోజకవర్గ కోఆర్డినేటర్**

**అక్షర విజేత ఖమ్మం టౌన్**
నగరంలోరాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర్రావుసుచన మేరకుసీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం రేపు ఉదయం జరుగుతుందని కార్యక్రమంలో నగరపాలక సంస్థ చైర్ పర్సన్ పునుకొల్లు నీరజ పాల్గొని చెక్కులు పంపిణీ చేస్తారని యర్రం బాలగంగాధర తిలక్ తెలిపారు.లబ్ధిదారులు46,48 డివిజన్ల వారు రామాలయం గుడి దగ్గర సారధి నగర లో ఉదయం 11:00 లకు,35 %డ%36డివిజన్లఉమెన్స్ కాలేజ్ ఆడిటోరియం లో ఉదయం 11:30 లకు,30,32,33 గాంధీనగర్ లోని గాంధీ బొమ్మ సెంటర్లో మధ్యాహ్నం 12:00 లకుచెక్కులు స్వీకరించేందుకు సకాలంలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ శ్రేణులు సకాలంలో కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాల్సిందిగా తిలక్ ఆహ్వానించారు.